జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం | 31 | జనవరి | 2025 ◆ పేజీలు : 11



## ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉంచాలి

ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పొడగిస్తు కమిటీ తీర్మానం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక అందించాలి



2 లో...

# అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి



అధికారులు తూ.చ. తప్పకుండా అమలు చేయాలి

ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్తులపై హోర్డింగ్ లు, కటౌట్లు, పోస్టర్లను తొలగించాలి

ఎన్నికల సక్రమ నిర్వహణకు నోడల్ టీమ్ ల ఏర్పాటు

ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, 10న నామినేషన్, 13న ఉపసంహరణ

ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్

3న ఓట్ల లెక్కింపు

మార్చి 8 తో ఎన్నికల ప్రక్రియ ముగింపు

నియోజకవర్గ పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు, 24905 మంది ఓటర్లు

నల్లగొండ జిల్లాలో 4483 ఉపాధ్యాయ ఓటర్లు 37 పోలింగ్ కేంద్రాలు

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వివరాలను వెల్లడించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి


రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

కేంద్ర ఎన్నికల సంఘం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియామవళి వెంటనే అమలు లోకి వచ్చిందని నల్గొండ జిల్లా కలెక్టర్, వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఆమె తన ఛాంబర్ లో వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. వరంగల్, ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను బుధవారం విడుదల చేయడంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, ఫిబ్రవరి 10 నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ అని, ఫిబ్రవరి 11 న నామినేషన్ల పరిశీలన,

మిగతా 2 లో...





## విషాదాంతమైన యువకుడి అదృశ్యం...!

సాగర్ ఎడమ కాలువలో మృతదేహం లభ్యం

*మిర్యాలగూడ, జనవరి 30, ప్రజాజ్యోతి*

మనస్థాపంతో ఇల్లు విడిచి వెళ్లిన రెవిన్యూ ఉద్యోగి సాగర్ ఎడమ కాలువలో శవంగా దొరకడంతో విషాదంగా మారింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామానికి చెందిన నూనె ప్రవీణ్ కుమార్ (30) జూనియర్ అసిస్టెంట్ గా మిర్యాలగూడ

మిగతా 2 లో...

## అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ సస్పెండ్

అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ ని సస్పెండ్......

కంప్యూటర్ ఆపరేటర్ ని విధుల నుండి తొలగింపు ....

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...




*మోతె జనవరి 30 ( ప్రజాజ్యోతి*

కుటుంబ సభ్యులందరి అనుమతి లేకుండా అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ సంఘమిత్రను సస్పెండ్, అలాగే కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు ని విధుల నుండి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తొలగించారు.ఇట్టి అక్రమ పట్టా మార్పిడి పై ఆర్ డి ఓ సూర్యాపేట వారిచే విచారణ చేపించటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.విచారణలో చివ్వేంల మండలం తిరుమలగిరి

మిగతా 2 లో...

## ఆలేరు పట్టణంలో మెగా జాబ్ మేళా

### హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

*ఆలేరు, జనవరి 30 (ప్రజాజ్యోతి ):*

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలకేల్లా ఎక్కువ మంది

మిగతా 2 లో...



## అమరవీరులకు నివాళులర్పించిన కలెక్టర్





*నల్గొండ, జనవరి 30 (ప్రజాజ్యోతి)*

అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరులైన వారి స్మృత్యర్థం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతిలాల్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరులకు అంజలి ఘటించి మౌనం పాటించారు.

## నేడు మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా క్రీడా బహుమతులు

**--హెల్త్ కార్డుల పంపిణీ**

**-- నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి**

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నల్గొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు నేడు బహుమతి ప్రధానం, ఐకాన్ హాస్పిటల్ సౌజన్యంతో జర్నలిస్టులకు వైద్య చికిత్స లో 50 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తూ హెల్త్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పులిమామిడి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదె రమేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. నేడు మధ్యాహ్నం 3 గంటలకు టిఎన్జిఓఎస్ భవనంలో మంత్రి చేతుల మీదుగా బహుమతులతో పాటు హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. గెలుపు ఓటమి తో సంబంధం లేకుండా క్రీడలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు తప్పకుండా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పేర్కొన్నారు.

## ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉంచాలి

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రాజెక్టులు, స్థానిక పనులకు ఇసుకను అందుబాటులో ఉంచేల చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న వంగమర్తి ఇసుక రీచ్ లో ఇసుక తవ్వకాన్ని మరో ఆరు నెలలు పోడగిస్తు కమిటీ తీర్మానించింది. వంగమర్తి ఇసుక రీచ్ నుండి 3,66,613 క్యూబిక్ మీటర్ల ఇసుకను తవ్వేందుకు జిల్లా స్థాయి ఇసుక కమిటీని ఆమోదిస్తూ ఇక్కడి నుండి తీసిన ఇసుకను నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులైన ఉదయ సముద్రం, ఎస్ ఎల్ బి సి, మున్సిపల్ పనులు, వైటిపిఎస్, కకిష్టరం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులకు ఉపయోగించాలని తీర్మానించింది. అంతేకాక మూసి ఎగువన కొత్తగా గుర్తించిన ప్రాంతంలో 70980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకానికి కమిటీ అనుమతిస్తూ ఇందుకు సంబంధించి మూడు నెలల్లో మైనింగ్ అనుమతుల ప్రణాళిక సమర్పించాలని ఆదేశించింది. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకులు శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, భూగర్భ జలవనరుల శాఖ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అమల్లోకి ఎన్నికల ప్రవర్తన నియమావళి

(మొదటి పేజీ తరువాయి...)

ఫిబ్రవరి 13 న నామినేషన్ల ఉప సంహరణ ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మార్చ్ 8న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.30 డిసెంబర్ 2024న ప్రచురించిన తుది ఓటరు జాబితా ప్రకారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గం పరిధిలో 200 పోలింగ్ కేంద్రాలు, 24905 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రత్యేకించి నల్గొండ జిల్లాలో 4483 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, 37 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా, తూ.చా తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



అలాగే రాజకీయ పార్టీలు సైతం ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే అమలులోకి వచ్చినందున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగ్లు, కటౌట్లు, పోస్టర్ల వంటివి వెంటనే తొలగించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 24 గంటలు, 48 గంటలు, 72 గంటల్లో చేయాల్సిన పనులపై ఆమె ఆదేశాలు జారీ చేశారు. పార్లమెంటు ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఉపాధ్యాయ ఎంఎల్ సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల సక్రమ నిర్వహణకుగాను వివిధ నోడల్ టీమ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇదివరకు విధులు నిర్వర్తించినట్లే ఇప్పుడు కూడా ఆయా నోడల్ కమిటీలు విధులను నిర్వర్తించాలని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను నియోజకవర్గ పరిధిలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కమిటీలు సవ్యంగా పనిచేయాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి కొత్త పనులు మంజూరు చేయడం, లేదా పనుల గ్రౌండ్ చేయడం వంటివి చేయకూడదని తెలిపారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమాలని ఉల్లంఘిస్తే ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించాల్సిన నియమ, నిబంధనలు, తీసుకోవాల్సిన అనుమతులు తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ భారత రాష్ట్ర సమితి, భారత కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీ తరపున ప్రతినిధులు, పాల్గొన్నారు.

## అక్రమంగా పౌతి చేసిన మోతె తహసీల్దార్ సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి...)

గ్రామానికి చెందిన మట్టపల్లి వెంకటాచలం కరోనా సమయంలో మరణించారని అతనికి మోతెలో 7.10 ఎకరాలు భూమి ఉందని, అతనికి ఇద్దరు భార్యలు ఉండగా మొదటి భార్య మరణించగా రెండవ భార్య పూలమ్మ ని రెండవ పెళ్ళి చేసుకున్నారని మొదటి భార్యకి రమణ, సైదమ్మ ఇద్దరు కూతుర్లు ఉన్నారని అలాగే రెండవ భార్యకి రఘు అనే కుమారుడు ఉన్నారని రెండవ భార్య కుమారుని పేరిట కుటుంబ సభ్యుల సర్టిపికెట్ ఉన్నప్పటికీ అదేవిధంగా ఆ భూమి యూనియన్ బ్యాంక్ ఆప్ ఇండియా లో మార్టిగేజ్ చేసినప్పటికి అక్రమంగా మొదటి భార్య కుమార్తెలు సైదమ్మ,రమణ పేరిట మాత్రమే పౌతి ద్వారా అక్రమంగా పట్టా మార్పిడి చేసారని ఇట్టి విషయంలో విధుల పట్ల బాధ్యత రహితంగా వహించిన మోతె తహసీల్దార్ సంఘమిత్ర ను సస్పెండ్ చేస్తున్నామని , కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు ని విధులనుండి పూర్తిగా తొలగిస్తామని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విషాదాంతమైన యువకుడి అదృశ్యం...!

(మొదటి పేజీ తరువాయి...)

తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. పట్టణంలోని రెడ్డి కాలనీలో అది ఇంట్లో ఉంటున్నాడు. కాగా తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ రావట్లేదని కుటుంబ సభ్యులతో అనేక పర్యాయాలు బాధను వెళ్ళబోసుకున్నాడని ఈ క్రమంలో ఈ నెల 28వ తారీకు రాత్రి వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ వద్దకు చేరుకొని తన స్కూటీని అక్కడే నిలిపివేసి కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుమారుడి ఫోను స్విచ్ ఆఫ్ చేయడంతో 29వ తారీకు మృతుడి తండ్రి నూనె రాములు మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గాలింపు చర్యలు చేపట్టారు. లాస్ట్ ఫోన్ సిగ్నల్ వేములపల్లి కాలువ వద్ద ముగియడంతో పరిశీలించగా కాల్వకట్టపై స్కూటీ కనిపించింది. గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు వేములపల్లి మండలం దొండవారిగూడెం వద్ద గురువారం మృతదేహం లభించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. తన చదువుకు తగిన ఉద్యోగం రాలేదని మనస్థాపం తోటే ఆత్మహత్యకు పాల్పడ్డట్లుగా తెలిసింది.

## ఆలేరు పట్టణంలో మెగా జాబ్ మేళా



(మొదటి పేజీ తరువాయి...)

యువత భారత దేశంలో ఉందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఒక ఏడాదిలోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిందని అన్నారు. ఈరోజు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 15 కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాలో ఏర్పాటు చేయడం చాలా సంతోశమన్నారు. జాబ్ మేళా నిర్వహించిన వారందరికీ అన్ని విధాలుగా అందరికీ ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నిరుద్యోగులకు జాబ్ మేళా ద్వారా ఉపాధి కల్పించడం సంతోషమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ఆశపడకుండా, ప్రైవేట్ రంగంలో కూడా ఎన్నో అవకాశాలు అందిపుచ్చుకోవాలని, జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఆలేరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గారు వారి కళాశాల గురించి తెలిపిన సమస్యలల్లో బస్సు సౌకర్యం, అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా అర్వో ప్లాంట్ అతి తొందరలోనే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

*నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:*

ప్రభుత్వ వైద్య కళాశాల, నల్లగొండ యందు ఆర్టీ పిసిఆర్ ల్యాబ్ లో సైంటిస్ట్ గా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2 పోస్టుల కాంట్రాక్ కాల పరిమితి 31 మార్చి 2025 వరకు అని తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10 నుండి జిల్లా కలెక్టర్, నల్లగొండ కార్యాలయం నందు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులను ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 10 గంటల వరకు జిల్లా కలెక్టర్ నల్లగొండ కార్యాలయం నందు అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు https://nalgonda.telangana.gov.in/www. gmcnalgonda.in సంప్రదించాలని పేర్కొన్నారు.

**ప్రొఫెసర్.. అసోసియేట్ ప్రొఫెసర్ల కోసం...**

ప్రభుత్వ వైద్య కళాశాల, నల్లగొండ యందు డాక్టర్ విభాగములో బోధన సిబ్బంది అనగా ప్రొఫెసర్ (04), అసోసియేట్ ప్రొఫెసర్ (16), అసిస్టెంట్ ప్రొఫెసర్ (15), సీనియర్ రెసిడెంట్ (12), ట్యూటర్ (13), కాంట్రాక్ట్ పోస్టుల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ త్రిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుల కాలపరిమితి 31 మార్చి 2025 వరకు ఉంటుందని తెలిపారు. పోస్టుల భర్తీకి సంబంధించిన ఇంటర్వ్యూలు ఫిబ్రవరి 4వ తేదీన ఉదయం 10 ల నుండి జిల్లా కలెక్టర్, నల్లగొండ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ధరఖాస్తులతో సూచించిన తేదీన ఉదయం 10 గంటల వరకు జిల్లా కలెక్టర్ నల్లగొండ కార్యాలయం నందు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం https://nalgonda.telangana.gov.in/ www.gmcnalgonda.in ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# గ్రామాల్లోని సబ్ స్టేషన్ల పరిధిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు

–డిఆర్డిఓ పీడి శేఖర్ రెడ్డి

–ప్రభుత్వ భూములను రెవిన్యూ అధికారులతో సర్వే చేసిన అధికారులు





*నిడమానూరు ,జనవరి 30(ప్రజాజ్యోతి):*

సౌర విద్యుత్ ప్లాంట్లతో ఉత్పత్తి అయ్యే విధ్యుత్ వినియోగం వల్లన వ్యవసాయం, పెద్ద, చిన్న పరిశ్రమలకు అధిక ప్రయోజనాలు ఉంటాయని డీఆర్డీఓ పీడీ శేఖర్ రెడ్డి అన్నారు. మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం మహిళ సంఘాల ద్వార సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుటింది. దీంతో గురువారం నిడమనూరు మండలంలోని తుమ్మడం, నిడమనూరు, ముప్పారం, గుంటిపల్లి, అదేవిధంగా త్రిపురారం మండలంలోని పెద్ద దేవులపల్లి, రాగడప గ్రామాల్లోని సబ్ స్టేష న్ల పరిధిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉన్న ప్ర భుత్వ భూములను రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లోని మహిళ సంఘాలలోని మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికం గా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వ్యాపార అవకాశాలు కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమలో నిడమనూరు ఏఈ శరత్ కుమార్ పాండు రంగారావు, ఏపీఎం అశోక్, ఆర్లు సైదులు, సంతోష్ ,సీసీలు ,మహిళ సంఘాల సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలపై మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు



*మఠంపల్లి జనవరి 30 ప్రజా జ్యోతి*

మఠంపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని, మండల కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ మరియు రాష్ట్ర నాయకులు ప్రచారంలో భాగంగా అమలకు వీలుకానీ 420 హామీలను ప్రజల్లోకి తీసుకువచ్చి గద్దెనెక్కి నేటికీ 420 రోజులు గడుస్తున్నప్పటికీ ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపి రైతులు మరియు పేద వర్గాల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని,అయినప్పటికీ నాటి ఉద్యమ స్ఫూర్తితో అన్ని హామీలు నెరవేర్చే విధంగా మా పోరాటం ఆగదని వారి ఈసందర్భంగా మాట్లాడారు తదుపరి వారు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలు ఇచ్చి రోజులు గడుస్తున్న అమలు చేయట్లేదని, పేద బడుగు బలహీన వర్గాలు,మహిళలు, రైతులకు న్యాయం జరిగేలా, హామీలన్నీ నెరవేర్చే బుద్దిని వారికి ఇవ్వాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు.ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్య అశోక్ నాయక్,మాజీ ఎంపిటీసీ కుందూరు వెంకటరెడ్డి,నల్గొండ డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణా సైదులు,మాజీ సర్పంచులు బేత విజయ కుమారి వెంకటరెడ్డి,కోలాహలం లక్ష్మీనరసింహారాజు, గుండెపంగు కృష్ణవేణి నరేష్, కొండేటి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు పరాశరం అయ్యప్ప,సాముల పుల్లారెడ్డి కంటు లక్ష్మయ్య,మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య యాదవ్, మఠంపల్లి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, బక్కమంతులగూడెం పార్టీ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, మంచ్యాతండా అధ్యక్షులు రాముడు, పోతబత్తిని శ్రీనివాస్, కొత్తూరి వెంకన్న, గాయం రామాంజి రెడ్డి, కూరాకుల నర్సయ్య, పులిలచ్చయ్య, చల్లా విరబాబు, జాల సైదులు, షేక్ సైదులు, కుర్రి కాశయ్య కాటిపల్లి మల్లేష్, కేతేపల్లి జోస్, కొమ్ము నాగరాజు మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర గిడ్డంగి గోదాము కూలీలకు స్పర్శ కుష్టు , చర్మ సంబంధిత అవగాన కార్యక్రమం

హెచ్ ఓ జయమనోహరి



*కోదాడ టౌన్, జనవరి 30 ( ప్రజా జ్యోతి ):*

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణం బాలాజీనగర్ ఫూడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా గిడ్డంగి సంస్థ (ఎఫ్ సి ఐ ) లో కూలీలకు గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామంలో గల ఏ ఎన్ ఎం విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పర్శ కుష్ఠు వ్యాధి ప్రచార కార్యక్రమం లో భాగంగా ఎఫ్ సి ఐ ముఠా కూలీలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినారు. ఇట్టి కార్యక్రమానికి డివై, డీఎం మరియు హెచ్ ఓ డాక్టర్ జయమనోహరి ఈ కార్యక్రమం లో కుష్ఠు వ్యాధి లక్షణాలు, పాల్గొని పరిశీలన పరీక్షలు జరిపి కార్యక్రమం గురించి వ్యాధి వ్యాపించుట గురించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శరీరం వ్యాధులలో భాగంగా శరీరంపై పై రాగి రంగు వంటి మచ్చలు, స్పర్శ లేకుండా మొద్దుబారిన, చమట పట్టని మచ్చలు, కుష్ఠు వ్యాధి మచ్చలు,ఇలా ఏవైనా ఉన్నట్లయితే వాటిని సులువుగా గుర్తించ వచ్చని వారు తెలిపారు .అలాంటి ఏ చర్మ వ్యాధి మచ్చలు కనిపించి నట్లయితే వైద్యులను సంప్రదించి సకాలంలో చికిత్స పొందలని సూచించారు .ఏదైనా ఆలస్యం చేసిన కొద్ది మొండిగా తయారయ్యే అవకాశం ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్. యం ఓ విజయ్ కుమార్ డి పి యం ఓ అమర్ కుమార్ సబ్ యూనిట్ ఆఫీసర్, ఏ ఎన్ ఎం విజయ ఆశా వర్కర్లు జి వి రాజ్యం, కె శోభ రాణి,ధనలక్ష్మి,అనసూయ పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



*మునగాల జనవరి 30 (ప్రజా జ్యోతి )):–*

మునగాలమండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పార్కులోని మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. సత్యం, ధర్మం, అహింసా మార్గాల్లో నడిచి భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన గొప్ప నాయకుడన్నారు. మహాత్ముని అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చు అశోక్.వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కాసర్ల కోటయ్య. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము ఈధారావు. కాల సామిల్.కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి. కాసర్ల శ్రీనివాస్. చింతకాయల నాగరాజు. ఆర్ఎంపి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరులో తహసీల్దార్ కు వినతి పత్రం

కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను



*నిడమనూరు,జనవరి 30(ప్రజాజ్యోతి*

నిడమనూరు మండల కేంద్రంలో గత 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న దళితుల ఇళ్లను కూల్చడం దారుణమని, బాధిత ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను డిమాండ్ చేశారు. గురువారం అకారణంగా నిడమనూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న దళితుల ఇళ్లను కూల్చడానికి వ్యతిరేకిస్తు మండల కేంద్రంలో నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రోడ్డున పడ్డిన కుటుంబాలకు వెంటనే ఇంటి స్థలం కేటాయించి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి, ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిగోండ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బోజ్జ చిన్న మాదిగ, బోజ్జ పుల్లయ్య, చిన్న శేఖర్, శివ, వెంకటయ్య, కిరణ్ కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు.

## తాడువాయి గ్రామాన్ని సందర్శించిన ఆర్డీవో



*మునగాల జనవరి 30 ప్రజా జ్యోతి ):*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు అందించడానికి మండలంలోని తాడువాయి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ప్రకటించడం జరిగింది. అందులో భాగంగానే గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు అందించే కార్యక్రమంలో భాగంగా కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ గ్రామాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జెఎస్ఎన్ మూర్తి ,డి ఎల్ పి ఓ యాదగిరి ,మునగాల మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీ ఓ శ్రీనివాస్ మరియు పంచాయతీ కార్యదర్శి రామ్ నాయక్ మరియు ఆ గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

–నూతన చైర్మన్గా పనస రవీనా విజయ్



*మునగాల జనవరి 30 (ప్రజా జ్యోతి ):–*



మునగాల మండలం కలుకూరు గ్రామపంచాయతీ పరిధిలో గల సంఘ బంధం 2 ఎన్నిక నిర్వహించారు. సంఘ బంధం అధ్యక్షురాలిగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్గా పనసరవీణ విజయ్ కార్యదర్శిగా ఉప్పరి కృష్ణవేణి ఉపాధ్యక్షురాలుగా బత్తు లక్ష్మి కోశాధికారిగా చిర్రా కవిత సంయుక్త కార్యదర్శిగా రాచకొండ లింగమని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో గ్రామానికి చెందిన 16 సంఘాలు హాజరయ్యాయని ఏపిఎం నాగిల్లి నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎం నాగిలి నగేష్ తో పాటు, సిసి ఉబ్బపల్లి సత్యం, వివోఏ పనస లక్ష్మయ్య , పద్మలు పాల్గొన్నారు

## హోంగార్డ్ కృష్ణారెడ్డి మృతి బాధాకరం

### ఏఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి



**కోదాడ టౌన్,జనవరి 30 ( ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పోలీస్ స్టేషన్లో హోంగార్డు ఆర్గనైజేషన్ నందు పని చేస్తున్న కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హోంగార్డ్ కృష్ణా రెడ్డి మృతి బాధాకరమని ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కట్ట కొమ్ము గూడెం లో మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కృష్ణా రెడ్డి కుటుంభానికి సంక్షేమం నుండి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. అదనపు ఎస్పి వెంట కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్, హోమ్ గార్డ్స్, ఇంచార్జీ హెడ్ కానిస్టేబుల్, శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు



**రామన్న పేట జనవరి 30 ప్రజా జ్యోతి.**

రామన్నపేట మండల కేంద్రంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైశ్య సంఘ అధ్యక్షులు తమ్మిశెట్టి సందీప్ భవన సంగం అధ్యక్షులు కొంపెల్లి సురేష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను నెరవేరుస్తామని అడుగుజాడల్లో నరుస్తామని మహాత్మా గాంధీ కి జై అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి విజయ నందన్ ,కర్తమాస మధుసూదన్, కొంపెల్లి నర్సయ్య, షీలా నాగభూషణం కొత్త మాసు నవీన్ కుమార్, రామిని కృష్ణ మూర్తి, తాటిశెట్టి బాలరాజు, కామిశెట్టి రాధాకృష్ణ, ఉప్పు శ్రీను, కొత్తమాస శ్రీను ,కొంపెల్లి రాము,తదితరులు పాల్గొన్నారు.

## రుణాల రికవరీ వేగవంతం చేయాలి




**హాలియా,జనవరి30(ప్రజా జ్యోతి ):**

స్త్రీ నిధి రుణాల రికవరీ వేగవంతం చేయాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గారెడ్డి అన్నారు.గురువారం హాలియా మున్సిపాలిటీ సమావేశ మందిరంలో ఏరియా ఆర్పీల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ పరిధిలో రుణాల రికవరీ 60 శాతం మాత్రమే చేరుకుందని 100 శాతం రికవరీ కి ఆర్పీలు కృషి చేయాలని ఆదేశించారు.ఫిబ్రవరి 15 లోపు 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని స్త్రీ నిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్ సూచించారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలో నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేసేందుకు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు.సమావేశంలో మెప్మా రీజినల్ మేనేజర్ శ్రీలేఖ,డి ఎం సి శివాజీ,టీఎంసీ పద్మ,అసిస్టెంట్ మేనేజర్ మహేష్,పలువురు హాలియా రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు ఇచ్చారని రైతుల ఆందోళన

★ 90 రోజులకు రావలసిన పూత 40,45 రోజులకే వచ్చింది

★ ఆత్మహత్యాయత్నం చేసిన రైతు





**గరిడేపల్లి,జనవరి 30 (ప్రజా జ్యోతి):**

నకిలీ విత్తనాలు ఇచ్చారని రైతు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని శ్రీ వెంకటసాయి సీడ్స్ లో కంపెనీలో చోటు చేసుకుంది. రైతు రేగట్టి అరవిం ద్ తెలిపిన వివరాల ప్రకారం తను మునగాల మండలం తాడ్వాయి (వెంకట్రాంపురం) గ్రామంలో 7 ఎకరాల భూమి కౌలుగా చేస్తున్నానని అందుకు అవసరం అయినా సీడ్ ని శ్రీ వెంకట సాయి సీడ్స్ కంపెనీ లో తీసుకువెళ్లి సాగు చేశాన్నారు. పొలం పిలకలు రాకపోవటంతోనకిలీ విత్తనాలని గుర్తించి రైతు కుటుంబం విత్తనాల యజమాన్యానికి దగ్గరకి వస్తే తాళం వేసి ఉంది ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో సీడ్ కంపెనీ ముందు రైతు కుటుంబం ఆందోళన చేసి ఆత్మహత్యాయత్నం చేశారు. మాయమాటలు చెప్పి నకిలీ విత్తనాలు అంటగట్టారని, చావే శరణ్యము అంటూ మాకు న్యాయం చేయాలంటూ వ్యవసాయ అధికారులను వేడుకొంటూ లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే పెన్ పహాడ్ మండలం పొట్లపాడు,గరిడేపల్లి మండలం కుతుభూషాపురం నేరేడుచర్ల మండలం జాన్ పహాడ్ కి చెందిన రైతులు కూడా నకిలీ విత్తనాలతో భారీగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని,మా కుటుంబాలు రోడ్డున పడుతున్న పట్టించుకునే నాథుడు కరువాయారని చావు తప్ప వేరే మార్గం లేదని ఆందోళన చెందుతున్నారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి వివరణమునగాల మండలం తాడువాయి సమీపంలోని వెంకట్రాంపురంలో నష్టపోయిన కౌలు రైతు ఏడెకరాల భూమిని గురువారం పరిశీలించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు.ఈ భూమిని ప్లాంట్ బ్రీడర్ తో పరీక్షలు చేయించిన తర్వాత రిజల్ట్ లో నకిలీ విత్తనాలని రుజువైతే విక్రయించిన విత్తన కంపెనీపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## లక్ష డప్పులు-వెయ్యి గొంతుకల సదస్సును విజయవంతం చేయండి

### ఎంజెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కాంపాటి సందీప్



**మఠంపల్లి జనవరి 30 ప్రజా జ్యోతి**

ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదు లో జరిగే లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా జరుగు తున్న సన్నాహక సదస్సు ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈనెల 31వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 12 గంటలకు లక్షల డప్పులు వేల గొంతులు నల్గొండ,సూర్యపేట రెండు జిల్లాల సంయుక్త సదస్సు విజయవంతం చేయాలని ఎంజెఎఫ్ సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కాంపాటి మాదిగ మఠంపల్లి మండల కేంద్రంలో ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎంఆర్పిఎస్,ఎంఎస్పి అనుబంధ సంఘాల జాతీయ,రాష్ట్ర జిల్లా,నియోజకవర్గ,మండల నాయకులు తమ జిల్లా నియోజక వర్గ పరిధిలోని ప్రతి మండలము నుండి 50 నుండి 100 మందికి తగ్గకుండా వచ్చే విధంగా వాహనాలు సమకూర్చుకుని బాధ్యతాయుతంగా సూర్యాపేట చేరుకోగలరు.నాయకుల సొంత గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలించాలి.మీటింగ్ కు వచ్చి ఏ స్థాయి నాయకుడైన మీటింగులో పాల్గొనాలని ప్రతి ఒక్కరి దగ్గర సంకలో డప్పు ఉండాలి.ఉద్యమ సూత్రాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో విస్మరించకూడదని తెలిపారు. ఇట్టి సమావేశంలో మఠంపల్లి గ్రామ ఉపాధ్యక్షులు ఆరాల అంజి,ప్రచారక కార్యదర్శి తడిచిన విజయ్,ఎల్లయ్య,ఆరాల సైదులు,కాటేపల్లి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ్ లెప్రసీ పై విద్యార్థులకు అవగాహన



**నాంపల్లి, జనవరి ,30(ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో గురువారం స్పర్శ్ లేప్రసీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఇశ్రత్, భవాని సాగర్ హాజరై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడారు.లేప్రసి అనే వ్యాధి శరీరంపై స్పర్శ లేని మచ్చలు రాగిరంగి వంటి మచ్చలు ఉండి ఆ మచ్చలపై చెమట పట్టకుండా ఉన్నట్లయితే వెంటనే పరీక్షించుకోవాలని తెలిపారు. ఇది ప్రధానంగా చర్మం ఎగువ శ్వాస కోస, పరిదీయ నరాలు, మరియు కళ్ళు ప్రాథమిక కారణ కారకం బ్యాక్టీరియా మైక్రో బ్యాక్టీరియా శరీరం యొక్క రోగ నిరోధక వ్యవస్థనుండి తప్పించుకునే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది చాలా సంవత్సరాలుగా నెమ్మదిగా పురోగమిస్తుంది. సరైన చికిత్స ప్రణాళికతో నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ హెచ్ ఓ ఏకానాథం, ఇతర వైద్య సిబ్బంది, ఉపాధ్యాయాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ 76వ వర్ధంతి

### పాలక వీడు మండల ఆర్య వైశ్య సంఘం కమిటీ ఆధ్వర్యంలో



**పాలక వీడు, జనవరి 30(ప్రజా జ్యోతి ):**

గురువారం రోజున పాలకవీడు మండల కేంద్రంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని ఆర్యవైశ్య మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పాలక వీడు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు యాద ఈశ్వరయ్య,మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్,టిఆర్ఎస్ నాయకులు పసుపులేటి సైదులు, మండల ఆర్యవైశ్య కోశాధికారి జనంపల్లి వెంకటయ్య, యాదా ధనుంజయ, గుండా నరసింహారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుత మార్గంలో స్వాతంత్ర పోరాటంలో పాల్గొని స్వాతంత్రాన్ని మనకు అందించిన గొప్ప యోధుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు యాద ఈశ్వరయ్య మాజీ ఎంపీపీ గోపాల్ సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ జనంపల్లి వెంకటేశ్వర్లు యాద ధనుంజయ గుండా నరసింహారావు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన కార్యదీక్షుడు కల్లూరి యాదగిరి

### ఆయన మరణం పార్టీకి, గ్రామానికి తీరనిలోటు

### కల్లూరి యాదగిరి సంతాప సభలో

### సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి




*నార్కట్ పల్లి జనవరి 30 (ప్రజా జ్యోతి )*

విద్యార్థి దశలో ఎత్తిన ఎర్రజెండాను కడవరకు దించకుండా అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన కార్యదీక్షుడు కల్లూరి యాదగిరి అని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పేర్కొన్నారు. గురువారం నార్కట్ పల్లి మండలం, ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జరిగిన నార్కట్పల్లి మండల మాజీ వాయిస్ ఎంపీపీ, (మాజీ ఎంపీపీ )యాదగిరి సంతాప సభలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు నంద్యాల నరసింహారెడ్డి, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి. రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, జిట్ట నగేష్, తో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ.. కల్లూరి యాదగిరి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసిన యాదగిరి సేవలు చిరస్మనీయమన్నారు. దూర దృష్టితో అకుంట దీక్షతో పనిచేసిన నాయకుడు కల్లూరి యాదగిరి అన్నారు. పకృతి నుంచి వచ్చిన సంపదను ప్రజలందరికీ దక్కాలని సంకల్పంతో కల్లూరి యాదగిరి పని చేశారన్నారు. ఎర్రజెండా పాలించే దేశాలలో బిచ్చగాళ్లు, చదువు రాని వాళ్ళు ,నిరుద్యోగులు ఉండరని సోషలిస్టు దేశాలలో మాత్రమే సాధ్యమవుతుందన్నారు నేడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం దోపిడి వర్గం మాత్రమే సుఖంగా జీవిస్తున్నారు. వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేది కేవలం ఎర్రజెండా మాత్రమే అన్నారు. కల్లూరి యాదగిరి. ఆ చంచల దృష్టితో పనిచేసిన నాయకులు ఆయన హఠాత్ మరణం వారి కుటుంబానికి గ్రామానికి, సిపిఐఎం పార్టీకి తీరని లోటు అన్నారు. అయినప్పటికీ యాదగిరి చూపించిన మార్గంలో నడుచుకుంటూ ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యాదగిరి మరణం పట్ల పార్టీ రాష్ట్ర కమిటీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందన్నారు.. యాదగిరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచమంతా ఎర్రజెండా వైపు చూస్తుందని అసమానతలు పెరిగిపోయినచోట పోరాటాలు మొదలవుతాయని ప్రపంచంలో రైతులు కూలీలు ఎర్రజెండా వైపు వస్తున్నారని రానున్న కాలం ఎర్రజెండాదనీ చెప్పారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ ఫ్లోరిన్ భూతాన్ని తరిమికొట్టేందుకు ఇక్కడి ప్రాంత ప్రజలతో కలిసి పోరాడిన ఘనత కల్లూరి యాదగిరిది అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం సమస్యల పరిష్కారం కోసం తాను ఎంపీటీసీగా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. కల్లూరి యాదగిరి మరణించే వయసు కాదని, తక్కువ వయసులోనే మరణించడం అందరిని దుఃఖించిందన్నారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం 20 రోజులు జైలు జీవితం గడిపిన మహనీయులుకల్లూరు యాదగిరి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఎర్రజెండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి మెరుగైన సమాజం కోసం కల్లూరి యాదగిరి పనిచేశారని చెప్పారు. గ్రామంలో ఎన్ని దుర్మార్గాలు చేసిన వాటిని ఎదుర్కొని ఎర్రజెండా నిలిపే నిలిపిన చరిత్ర అన్నారు. ఎర్రజెండా ముద్దుబిడ్డగా చరిత్ర లో నిలిచి పోతారని పేర్కొన్నారు. కల్లూరి యాదగిరిని ఆశ్రయిస్తే తమ సమస్యల పరిష్కారం జరుగుతుందని ఈ చుట్టుపక్కల గ్రామాల వారు కల్లూరి యాదగిరి ఇంటికి వచ్చిపోయే వారిని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధికి సిపిఐఎం అభివృద్ధికి కోసం ఆయన చాలా కలలు కన్నారు.గ్రామంలో పార్టీ ఆఫీస్ కట్టాలని సుందరయ్య విగ్రహం పెట్టాలని చాలా సందర్భాల్లో పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం పనిచేసే ఆయనకు నిజమైన నివాళులర్పిద్దాం అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అచంచలమైన విశ్వాసంతో పార్టీ కోసం పనిచేసిన లక్షణం కల్లూరి యాదగిరి గుండేదని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తగా నాయకునిగా ప్రజలకు సేవలు అందించారన్నారు. రాజకీయంగా ఇతర పార్టీ నాయకులతో ప్రతి ఒక్కరితో పార్టీలకతీతంగా పనిచేశారని రాజకీయంగా పార్టీకి గానీ ఆయన వ్యక్తిగత జీవితాన్ని గాని ఎలాంటి మచ్చ లేకుండా జీవన్ జీవన సాగించిన ఘనత, ఎక్కడ కూడా అవినీతికి పాల్పడినట్లు రాకుండా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయులని చెప్పారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలోపామనుగుండ్ల అచ్చాలుకార్యదర్శి చింతపల్లి బయన్న,, మాజీ కార్యదర్శులు చెరుకుపెద్దు లు, భూపాల్ రెడ్డి, అనంతరెడ్డి, కొండూరు శంకర్, నారాయణరెడ్డి, చిరు మర్తి యాదయ్య,, చింత ప్రమీల, దూదిమెట్ల సత్తయ్య, రాధారపు విజయలక్ష్మి పుల్లెంల మంగమ్మ, కుమ్మరిశంకర్, దండు రవి, దండు శీను కల్లూరి యాదగిరి కుటుంబ సభ్యులు భార్య యాదమ్మ, కుమారుడు సుందరయ్య, కూతురు అరుణ అల్లుడు రఘురాం పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తరం సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు కల్లూరు యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమానులేసి నివాళులర్పించారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన టీఆర్ఎస్ నాయకులు

*రామన్న పేట జనవరి 30 ప్రజా జ్యోతి*



రామన్నపేట మండల కేంద్రంలో మాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ మండల నాయకులు మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులైనా ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేదు వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని చెప్పి అమలు చేయక ప్రజలను మోసం చేయడం జరుగుతుంది ప్రభుత్వం ఇకనైనా మేల్కొని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లు బందెల రాములు కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గొరిగే నరసింహ ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ ఎస్ కే చాంద్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు బత్తుల వెంకన్న మిర్యాల మల్లేశం లవణం రాము బాలగోని శివ బొడ్డు అల్లయ్య ఎండి అజాజ్ ఆవుల శ్రీధర్ జాల అమరేందర్ రెడ్డి బొడ్డుపల్లి రాజు మద్దెపూరి పద్మయ్య నల్ల సైదులు లవణం ఉపేందర్ ఎండి మోసబ్ కొండగడప చింటూ ఎండి అంజాద్ కుక్క సాయి వంగాల సంపత్ కళ్లెం స్వామి వంగాల బాబు రేముడాల వెంకన్న మెడబోయిన నరేష్ కర్రె శీను నోముల పెద్ద శంకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఐఎన్ టియుసి ఆద్వర్యంలో నిరుద్యోగులకు బాదం మిల్క్ అందజేత

### నిరుద్యోగులకు లస్సి, బాదం మిల్క్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

*ఆలేరు, జనవరి 30 (ప్రజాజ్యోతి):*

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లస్సి, బాదం మిల్క్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరైన అభ్యర్థులకు ఐ ఎన్ టి యు సి కార్యకర్తలు లస్సి, బాదం మిల్క్ అందజేయడం సంతోషంగా ఉందని, సామాజిక సేవా కార్యక్రమాలలో ఐఎన్టీయూసీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెం ట మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జిల్లా ఐఎన్టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్, ఓ బి సి కమిటీ అధ్యక్షుడు పోరల్ల సతీష్, నాయకులు మన్నే సంతోష్, దూడల రాజశేఖర్, కాసుల భాస్కర్ తదితరులు ఉన్నారు.



## నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

*నాగారం జనవరి 30 ప్రజా జ్యోతి*

నేడు మండల పరిధిలోని ఫణిగిరి 33/11కె వి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫణిగిరి ఈటూరు మామిడిపల్లి అనంతారం మాలిపురం మరియు ఇండస్ట్రీస్ కు మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ ఈ మహేంద్ర నాథ్ తెలిపారు. సబ్ స్టేషన్ నందు అత్యవసర మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా కి అంతరాయం ఏర్పడుతుందని కావున వినియోగదారుల సహకరించగలరని ఆయన కోరారు.

## కుష్ఠ వ్యాధి నివారణ పై అవగాహన పెంచుకోవాలి

★ స్పర్శ లెప్రసి ప్రోగ్రాం పై ప్రతిజ్ఞ,

★ పి హెచ్ సి డాక్టర్ నరేష్



*గరిడేపల్లి,జనవరి 30(ప్రజా జ్యోతి )*

కుష్ఠ వ్యాధి వ్యాప్తి,నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని స్థానిక పిహెచ్ సీ డాక్టర్ నరేష్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో మరియు పాఠశాల లో కుష్ఠ వ్యాధి నివారణ & స్పర్శ లెప్రసి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధిపై గ్రామాలలో,పాఠశాలలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ముఖ్యంగా శరీరంపై స్పర్శ లేని మచ్చలు మరియు రాగి రంగు వంటి మచ్చలు ఆ మచ్చలపై చెమటపోయ కుండా ఉన్నట్లయితే వాటిని అనుమానిత లక్షణాలుగా గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాల్సింది గా కోరారు.హాస్పిటల్లో ఉచిత పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ వ్యాధి సకాలంలో గుర్తించి మందులు వాడినట్లయితే తప్పకుండా వ్యాధి నియమవుతుం దని అన్నారు. అనంతరం లెప్రసి ప్రోగ్రాం పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో త్రిపురం అంజన్ రెడ్డి,పీహెచ్ సీ శారద, సూపర్వైజర్ ఎన్. అంజయ్య, వెంకటరమణ,లైన్ డిపార్ట్మెంట్ ,పంచాయతీరాజ్ , రేవెన్యూ,ఐసిడిఎస్ సిబ్బంది మరియు ఏఎన్ఏంలు కవిత, అంజలి,ఉమ, ఉపాధ్యాయులు విద్యార్థులు,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా కాంగ్రెస్ నేతలకు సద్బుద్ధి నివ్వండి

*పాలక వీడు, జనవరి 30 ప్రజా జ్యోతి :*



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల ఆదేశాలతో హుజూర్నగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి సూచనలతో .పాలకవీడు మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రోజు మహానీయుడు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని, పాలకవీడు మండల కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మండల నాయకులు మాట్లాడుతూ ... గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రచారంలో భాగంగా అమలకు వీలుకానీ 420 హామీలను ప్రజల్లోకి తీసుకువచ్చి గద్దెనెక్కి నేటికీ 420 రోజులు గడుస్తున్నప్పటికీ, ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కి తెరలేపి రైతులు, పేద వర్గాల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ నేతలను అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని, అయినప్పటికీ నాటి ఉద్యమ స్ఫూర్తితో అన్ని హామీలు నెరవేర్చే విధంగా మా పోరాటం ఆగదని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత 420 హామీలు ఇచ్చి 420 రోజులు గడుస్తున్న అమలు చేయట్లేదని, పేద బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులకు న్యాయం జరిగేలా, హామీలన్నీ నెరవేర్చే బుద్ధిని వారికి ఇవ్వాలని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల నాయకులు మునగాల సైదిరెడ్డి, మంద నాగయ్య, షేక్ నాగుల్ మీరా, పెరుమాళ్ళ సతీష్, అందె వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్ అలీ, షేక్ బాబు,ఉబ్బపల్లి వేణు,సిద్దు,వడిత్యహనుమా నాయక్,పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి



*నకిరేకల్, జనవరి 30 (ప్రజాజ్యోతి)*

రోజురోజుకు పట్టణం,గ్రామాలలోకి విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నకిరేకల్ టౌన్ సీఐ రాజశేఖర్, ఆబ్కారీ సిఐ మల్లయ్య కోరారు. గురువారం పట్నంలోని ఏవీఎం విద్యాసంస్థల్లో అవగాహన సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూత్ పెడదోవా పట్టకుండా చూడాలన్నారు ప్రతి తల్లిదండ్రులు యూత్ విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలన్నారు విద్యార్థులు యూత్ డ్రగ్స్ మహమ్మారికి బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఆబ్కారీ ఎస్సై భాను ప్రకాష్, ప్రిన్సిపల్ స్వప్నా రెడ్డి, జితేందర్ రెడ్డి, ఆబ్కారి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో మోసాలపై గాంధీ విగ్రహానికి వినతి పత్రం



*నకిరేకల్, జనవరి30 (ప్రజాజ్యోతి)*

420 రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిన 420 మోసాలపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మహాత్మ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని నకిరేకల్ పట్టణ కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. గాంధీజీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి ఆయన ఆశయాలే స్ఫూర్తిగా బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతి పథంలో నడిపించిందన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారాన్నారు.తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమానంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుందని, మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతి నిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలను పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సోమ యాదగిరి, కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడపు నవీన్ రావు, పెండం సదానందం, దైద పరమేశం, రాచకొండ వెంకన్న, పల్లె విజయ్, వీర్లపాటి రమేష్, ఎస్ కే అమీర్, గుర్రం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు





**–లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్ కుమార్ రెడ్డి**

**–వాహనదారులకు హెల్మెట్లు అందచేసిన తొమ్మిదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ బొల్లేదు జైలు ధనమ్మ**

*హుజూర్ నగర్ జనవరి 30 (ప్రజాజ్యోతి)*

భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని హుజూర్ నగర్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్,లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోతి సంపత్ రెడ్డి అన్నారు.గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా హుజూర్ నగర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో బారి ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి వ్యవహరించగా ముఖ్య అతిథులుగా హుజూర్ నగర్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని హన యజమాని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వాహనదారులు బయటికి వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమకోసం వేయికళ్లతో ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అధిక వేగంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ మర్రెడ్డి, కాకతీయ స్కూల్ కరస్పాండెంట్ కాకి శ్రీధర్ గౌడ్, శ్రీ చైతన్య స్కూల్ తరపున డీన్ ప్రేమ్ సాగర్ ,ఎం డి ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి , లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు దొంతి రెడ్డి సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి ఇంద్రారెడ్డి, కోశాధికారి శ్రీనివాస రాజు, ఉపాధ్యక్షులు రామిశెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, ఓపెన్ ఐస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ చంద్రశేఖర్, కోశాధికారి కోడిమల లక్ష్మణ్, జన చైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారాసాయి నాయుడు,ప్రధాన కార్యదర్శి పిల్లి శివశంకర్ డిఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ దగ్గుపాటి బాబురావు లారీ ఓనర్స్ అసోసియేషన్ సంఘ కమిటీ సభ్యులు ఈశ్వర చారి, గడ్డం రాజు, అచ్చయ్య, సంఘ సభ్యులు, డీసీఎం అసోసియేషన్, ఆటో యూనియన్, వివిధ ట్రాన్స్పోర్ట్ యజమానులు, ఉద్యోగులు, షో రూమ్ యజమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురి నివాళులు

**మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు**



*ఆలేరు, జనవరి 30 (ప్రజాజ్యోతి):*

మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని గురువారం ఆలేరు పట్టణము లో పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ లు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చే గద్దెనెక్కి ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా మంచి బుద్ధిని ప్రసాదించాలని గాంధీ కి విన్నవించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ గౌడ్, కొలుపుల హరినాథ్, బింగి రవి, పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, పార్టీ పట్టణ కార్యదర్శి సారాబు సంతోష్ కుమార్, యువజన నాయకులు బీజని మధు కుమార్, గిరిరాజు వెంకటయ్య, జూకంటి ఉప్పలయ్య, కటకం మల్లేష్, బెదరకోట దుర్గేష్, బింగి సత్యనారాయణ, మోతే తిరుపతి, ఎండి ఫయాజ్, కంసాని వెంకటేష్, సముద్రాల శ్రీధర్, గంగాధర సుధీర్ ఉన్నారు.

## పెన్షనర్ల విశ్రాంతి భవన స్థలం కోసం ఎమ్మెల్యేకు వినతి

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేస్తున్న విశ్రాంతి ఉద్యోగులు**



*ఆలేరు, జనవరి 30 (ప్రజాజ్యోతి):*

ఆలేరు నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లో పెన్షనర్లకు విశ్రాంతి భవనం నిర్మాణ నిమిత్తం నివేశన స్థలం అందజేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు బొమ్మ కమిటీ బాలరాజు ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేస్తూ విశ్రాంత ఉద్యోగులు పలు రకాల ప్రభుత్వ పనుల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి, బ్యాంకు, మండల రెవెన్యూ, మండల అభివృద్ధి కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చినప్పుడు అనారోగ్య రీత్యా, వయోభారంతో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన విశ్రాంత ఉద్యోగులకు విశ్రాంతి నిమిత్తం తమకు భవన నిర్మాణం కోసం స్థలం అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఉద్యోగుల వినతికి స్పందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ తో మాట్లాడి స్థల మంజూరు కి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యులు వీసం యాదగిరి, గోపరాజు లక్ష్మీనారాయణ, చింతకింది రామానుజం తదితరులు ఉన్నారు.

## సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజాచారి**

*నాంపల్లి, జనవరి 30 (ప్రజాజ్యోతి):*

మండలంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సభ్యుల సమావేశం కామ్రేడ్ కోరే సత్తయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. డిసెంబర్ 30న జరిగిన 100వ వసంతాల సీపీఐ పార్టీ బహిరంగ సభకు తరలివచ్చిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. సీపీఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. సీపీఐ పార్టీ గ్రామ శాఖ సమావేశాలు జరపాలని అదేవిధంగా గ్రామ శాఖలు లేని గ్రామాలలో నూతన గ్రామ శాఖలు ఏర్పాటు చేసి, వచ్చే స్థానిక ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులు పోటీకి సిద్ధంగా ఉండాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శిలు ఊరుపాక వెంకటయ్య, నేతాళ్ళ రాజు, తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**మెరుపు సమ్మె**

**కమీషనర్ హామీ తో విరమణ**

*నల్గొండ, జనవరి 30 (ప్రజా జ్యోతి)*



నల్గొండ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నల్గొండ పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి. సలీం డిమాండ్ చేశారు. గురువారం ఉదయం మెరుపు సమ్మె చేసి మున్సిపల్ కార్యాలయం ముందు తెల్లవారుజామున 5 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. క్రిస్మస్, సంక్రాంతి పండుగ సందర్భంలో కూడా వేతనాలు ఇవ్వకుండా పస్తులు ఉంచడం సరైనది కాదని అన్నారు. కాంట్రాక్టర్ కు మున్సిపల్ అధికారులకు సమన్వయం లేకపోవడంతో కార్మికుల వేతనాల చెక్కు ఇచ్చామని అధికారులు మాకు ఇంకా అందలేదని కాంట్రాక్టర్లు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తక్షణమే 9 నెలల పెండింగ్ ఏరియర్స్ రెండు నెలల వేతనాలు చెల్లించే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు.

**కమిషనర్ హామీ తాత్కాలిక విరమణ...**

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికుల వద్దకు మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ హాజరై సోమవారం నాటికి రెండు నెలల వేతనాలు బ్యాంక్ అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీ మేరకు సమ్మె తాత్కాలికంగా విరమించి సోమవారం నాటికి వేతనాలు రాని ఎడల మంగళవారం నుండి నిరవధిక సమ్మె చేస్తామని సలీమ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు గుండమల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ ఐ ఎన్ టి సి మున్సిపల్ వర్కర్స్ నాయకులు పెరిక కళ్యాణ్, సిఐటియు మున్సిపల్ యూనియన్ నాయకులు పెరిక కృష్ణ, జిడిమెట్ల నరసింహ, కత్తుల కృష్ణవేణి, పందుల లింగయ్య, ఎర్ర శీను, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**★ ఎస్ఐ చలికంటి నరేష్**

*గరిడేపల్లి,జనవరి 30(ప్రజా జ్యోతి):*

మండల కేంద్రంలోని కొత్తగూడెం గ్రామంలో పేకాట ఆడుతున్న 5 గురు ని అరెస్టు చేసినట్లు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నారని విశ్వాసనీయ సమాచారం రావటంతో ఎస్సై సిబ్బందితో కలిసి గురువారం ఉదయం దాడులు నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న 5 గురు ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 15,100 నగదు,మూడు బైకులు, మూడు మొబైల్,52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు నిందితులైన కత్తి సోమయ్య,నకిరేకంటి నాగరాజు,రమేష్,ప్రసాద్, అంజయ్య లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

*నకిరేకల్ జనవరి 30 (ప్రజా జ్యోతి)*



పట్టణంలో ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత–శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి–కృష్ణమూర్తి, కౌన్సిలర్స్ గర్షకోటి సైదులు, రాచకొండ సునీల్, మట్టిపల్లి కవిత వీరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏసుపాదం, మంగలపల్లి రాజు గాదగోని కొండయ్య, కొండ వెంకన్న గుండగాని వెంకన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ స్మారక భావన్లో... ఘనంగా మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలు

**– నివాళులర్పించిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు**

*చౌటుప్పల్ జనవరి 30 ( ప్రజా జ్యోతి )*



గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం అన్నారు.గురువారం చౌటుప్పల్ లోని రాజీవ్ స్మారక భవనంలో మాహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సూర్వి నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్య పోరాటంలో గాంధీ జీ పాత్ర మరువలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎంఏ ఖయ్యూం, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి నల్ల నరసింహ, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ గౌడ్, సీతారామ దేవస్థానం అధ్యక్షుడు బొబ్బిళ్ళ మురళి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామచందర్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి గౌడ్, ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, ఐ ఎన్ టి యు సి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వర్కాల రాము, సాతిరి రమేష్, ఎస్కె అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలని బిజెపి డిమాండ్



రెవిన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

*ఆలేరు, జనవరి 30 (ప్రజాజ్యోతి):*

అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల రెవెన్యూ అధికారి పూర్ణచందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేస్తామని 14 నెలలు గడుస్తున్నా ఇంతవరకు హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల ముందు ఆచరణ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజా పాలన పేరిట పదేపదే దరఖాస్తులు తీసుకోవడం తప్పించి హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు దివ్యకాలంగా చూస్తున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇవ్వలేదని, ఈనెల 26 నుండి బ్యాంకు ఖాతాలో రైతు భరోసా పడుతుందని చెప్పి రైతులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు డబ్బులు వస్తాయని రైతులు పడిగాపులు పడుతూ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం నిలబడలేదని హెచ్చరించారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలను ఇవ్వలేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచి ప్రభుత్వంపై ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, మండల ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ నరేందర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, నాయకులు కంతుల శంకర్, యాదగిరి, సందీప్, వెంకటేష్, అమరేందర్, వడ్డేపల్లి కిషన్, బైరి మహేందర్, సారయ్య, సంపత్, ఆంజనేయులు, స్వామి, ప్రదీప్, వాసు, పరశురాములు, శివ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**– కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు అమలు చేయాలి**

**– మాహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్**

*చౌటుప్పల్ జనవరి 30 ( ప్రజా జ్యోతి )*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని సింగిల్ విండో చైర్మన్చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ లు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని చౌటుప్పల్ లో బిఆరెస్ నాయకులు గాంధీ విగ్రహం ముందు నిరసన చెప్పటారు. మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు.అంతకు ముందు మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ మోసపూరితమైన హామీలతో ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ అధికారం చేపట్టిందన్నారు.తీరా గెలిచాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు.రాష్ట్రంలో ప్రభుత్వం రాయిలాగా ఉందని, ప్రజా సమస్యలపై ఎన్నిసార్లు తెలిపినా ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని.. అందుకే విగ్రహాలకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని బిఆరెస్ నాయకులు ఆరోపించారు.జనవరి 30వ తేదీ నాటికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులైన సందర్భంగా ప్రజలకిచ్చిన 420 ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,బిఆరెస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, పెద్దింటి బుచ్చిరెడ్డి, డిల్లీ మాధవరెడ్డి,బొద్దు శ్రీనివాస్ రెడ్డి,చిన్నం బాలరాజు కురుమ,గుండెబోయిన వెంకటేష్ యాదవ్,ఉడుగు మల్లేష్ గౌడ్,ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కొత్త పర్వతాలు యాదవ్, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తొర్పునూరి బాలరాజు గౌడ్,మునుకుంట్ల సత్యనారాయణ,గంగాదేవి రమేష్ బాబు,చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధి హామీ ఉద్యోగుల నిరసన

*నడిగూడెం ,జనవరి 30, ప్రజా జ్యోతి:*

నడిగూడెం, రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పేస్కేలు వెంటనే అమలు చేయాలని, పెండింగు వేతనాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నడిగూడెం మండల ఉపాధి హామీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమములో ఉపాధి హామీ ఏపీఓ, ఈసీ శ్రీనివాసు, సీఓ & ఏపీఓలు యన్. విజయ్, కృష్ణ, టీఏ లు సురేష్, సతీష్ ఫీల్డ్ అసిస్టెంట్స్ జంపాల వెంకన్న, స్వరూప, పద్మ, వెంకన్న, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు.



**నడిగూడెం, జనవరి 30 ,ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు నూనె నాగన్న,చిల్లంచర్ల సత్యనారాయ, ఆర్యవైశ్య సంఘ నాయకులు మొరిసెట్టి వెంకటరమణారావు, వందనపు మోహన్ రావు వందనపు దయాకర్, గజ్జి అప్పారావు, మొరిశెట్టి రమణారావు,బోనగిరి ఉపేందర్, వందనపు చంద్రమోహన్, కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

### మహాత్మా గాంధీ ఆశయాలను సాధిద్దాం



**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజాజ్యోతి):**

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను సాధిద్దామని గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర కీలకమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరివరకు నడిచారని అన్నారు. నేటి యువత వారి ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమన్నారాయణ, సెక్రటరీ శ్రీరంగం లక్ష్మణ్, కోశాధికారి ఉప్పలవంచు శ్రీను, ఐసీపీలు పబ్బా గీత, జగిని ప్రసాద్ వంగవీటి లోకేష్, డిస్టిక్ ఆఫీసర్ చల్ల నరసయ్య, భరత్ కుమార్, బోనాల సైదారావు, మంజుల, వనిత క్లబ్ ప్రెసిడెంట్ నాగలక్ష్మి ట్రెజరీ వంకాయల స్వాతి, వెంపటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు క్రీడలలో నైపుణ్యం పెంపొందించాలి

### విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కల్లూరి మల్లేశం




**ఆలేరు, జనవరి 30 (ప్రజాజ్యోతి):**

గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు, యువతకు క్రీడారంగంలో నైపుణ్యం పెంపొందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం బహుమతులు అందజేశారు. క్రీడారంగంలో మంచి నైపుణ్యం గల యువకులు గ్రామాలలో ఉన్నారని, వారికి సరి అయిన శిక్షణ ఇవ్వడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని తద్వారా రాష్ట్ర స్థాయిలో మెరుగైన క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగలరని అన్నారు. విద్యార్థులు కూడా చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని, మహిళలు సృజనాత్మక నైపుణ్యానికి ప్రతిబింబాలు ముగ్గులు వారి ప్రతిభను తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, విద్యార్థులు ఎవరికి భయపడకుండా ప్రస్తుతం ఉన్న సమాజంలో అన్ని రంగాలలో ముందు ఉండాలని, తమ వ్యక్తిగత జీవితంలోనే కాకుండా దేశ ఉజ్వల భవిష్యత్తుకు అండగా ఉండాలని అన్నారు. ఈ పోటీలలో మొదటి బహుమతి బరిగే భవాని, రెండవ బహుమతి జే మాధురి, మూడవ బహుమతి జి భాగ్యశ్రీ, హై స్కూల్ విభాగంలో మొదటి బహుమతి బి లహరి, రెండవ బహుమతి పి తేజస్విని, మూడో బహుమతి ఏ అంజలి సాధించగా, వి ఆర్ కళాశాలలో మొదటి బహుమతి, రెండవ బహుమతి ఎస్ సౌమ్యశ్రీ, మూడో బహుమతి ఏం మనిషా, డి నవ్య సాధించగా, ఎస్ ఆర్ కళాశాలకు మొదటి బహుమతి ఏ తేజ, రెండవ బహుమతి సాయి సౌమ్య, మూడవ బహుమతి కే శివాని, వాలీబాల్ టోర్నమెంటులో మొదటి బహుమతి ద్వారకా నగర్, రెండవ బహుమతి శారాజిపేట టీముకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి ఎం ఏ ఇక్బాల్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, మండల అధ్యక్షుడు పుట్టల విద్యాసాగర్, మాదాను నవీన్, మధ్యలో సాయి గణేష్, మొగిలి పాక నిరంజన్, సాయిని కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# అపర సంజీవని "బయో ఎంజైమ్ "





### – బోధిధర్మ బయో ఎంజైమ్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో ప్లాంట్ ఏర్పాటు

### – ఫిబ్రవరి 4న ఉచితంగా క్యాన్సర్ మందు పంపిణీ

### – పండిట్ శ్రీనివాస్ గురూజీ

**మిర్యాలగూడ, డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

ఆయుర్వేదం ప్రాచీన వైద్యం... ప్రకృతి ప్రసాదించిన వనమూలికలను తగు పాళ్లలో మిశ్రమం చేసి ఎలాంటి రోగానైనా తగ్గించే గొప్పదైన భారతీయ వైద్యం.... వంటింటిలో దొరికే అనేక దినుసులకు ఎన్నో రోగాలను నయం చేసే శక్తి ఉంది.. కానీ భారతీయ సంస్కృతి పై పాశ్చ్యాతులు దాడి చేసి... ఆయుర్వేద వైద్యాన్ని అణగతొక్కివేశారు. అంతరించిపోతున్న ఆయుర్వేదానికి తిరిగి జవజీవాలు తెచ్చేందుకు... కొన్నేళ్లుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పండిట్ శ్రీనివాస్ గురూజీ కృషి చేస్తున్నాడు. బోధిధర్మ ఆయుర్వేద ట్రస్ట్ ఏర్పాటు చేసి అతి తక్కువ ఖర్చులో ఎన్నో రోగాలను నయం చేసి అందరి మన్ననలు పొందుతున్నాడు. ఇప్పుడు సకల రోగాలకు సంజీవని లా "బయో ఎంజైమ్" విధానాన్ని తయారు చేసేందుకు మిర్యాలగూడలోనే ప్లాంట్ ఏర్పాటు చేశాడు. భారత దేశంలోనే ఇది మొట్టమొదటి ప్లాంట్ అని చెబుతున్నాడు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ ప్రతి చిన్న రోగానికి అనవసరమైన టెస్టులు, మందుల పేరిట వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ సామాన్య ప్రజలు జేబుగుల్ల చేసుకుంటున్నారని , కానీ ఇంటిలోనే దొరికే వస్తువులను ఎంజైములుగా చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అన్నారు. ఆయుర్వేదంలో బి ఎ ఎం ఎస్ వైద్యులు, పీహెచ్డీ చేసిన నిపుణులతో బోధిధర్మ ఆయుర్వేద రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా బయో ఎంజైమ్ ప్లాంట్ ను మిర్యాలగూడలో ఏర్పాటు చేయడమే కాకుండా, ఆసక్తిగల ఇంటి వైద్యులకు శిక్షణ కూడా ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ ఎంజైమ్ అందుబాటులోకి వస్తే చిన్న రోగాలు మొదలుకొని బిపి, షుగర్, క్యాన్సర్ వంటి రోగాలు తక్కువ ఖర్చులోనే నయం కానున్నాయని అన్నారు. టీవీల ప్రకటన మోజులో పడి వంటింట్లో ఆడవాళ్ళు సైతం రకరకాల కెమికల్స్ తో కూడిన డిష్ బార్లను వినియోగించడం వలన అనేక రోగాలు అక్కడి నుండే ఉత్పన్నం అవుతున్నాయని, పూర్వకాలంలో లాగా ప్రాచీన పద్ధతుల్లో వంట పాత్రలను శుభ్రం చేయాలని దానికి కూడా ఆయుర్వేద పద్ధతుల్లో డిష్ బార్లు, ఫ్లోర్ క్లీనర్లు తయారు చేస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ డే సందర్భంగా ఫిబ్రవరి 4 తారీఖున వెంకటాద్రిపాలెం శివారులో రోగులకు ఉచితంగా క్యాన్సర్ మందు అందజేసేందుకు సన్న హాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ ఏఎంసి చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్ మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యానికి పూర్వ వైభవం తీసుకురావాలని శక్తి వంచన లేకుండా పండిట్ శ్రీనివాస్ కృషి చేస్తున్నాడన్నారు. ఆయన కృషిలో తాము భాగస్వాములు అయ్యేందుకు పనిచేస్తున్నామన్నారు.

## ఘనంగా గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకలు

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నాంపల్లి,30(ప్రజాజ్యోతి ):**

సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వతంత్రం అందించిన మన జాతిపిత మహాత్మాగాంధీ అని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకల సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ సహాయ నిరాకరణ, విదేశీ వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం,1942లో క్విట్ ఇండియా డూ ఆర్ డై (సాధించు లేదా మరణించు) ఉద్యమాన్ని నడిపి పలుమార్లు జైలుకు వెళ్లారనీ, సత్యం ,అహింస లు దేవునితో సమానమని, వాటినే ఆయుధాలుగా మలుచుకొని గాంధీ చొరవతో లక్షల మంది త్యాగాలతో 1947 ఆగస్టు 15 స్వాతంత్రం పొందారని అన్నారు. నవభారత నిర్మాణానికి మహాత్ముడి బోధనలే మార్గదర్శనీయమని, దేశం కోసం అత్యున్నత త్యాగాలను చేశారని అన్నారు. ఓటు ,సత్యగ్రహం ఈ రెండు ప్రజల చేతిలోని ఆయుధాలు అని, శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందనీ మహాత్ముడు అన్నారని తెలిపారు. గాంధీ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నేటి యువత పయనించాలని కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



మునగాల జనవరి 30 (ప్రజా జ్యోతి):-

మునగాల మండలం తాడువాయి గ్రామంలో రైతులు వేసిన చైతన్య, జినెక్స్, అంకూర్ ఇంకా కొన్ని ఇతర ప్రైవేటు కంపెనీలకు చెందినటువంటి సన్న రకం వరి విత్తనాలతో డిసెంబర్ 10 తారీకు లోపల నాటు వేయడం గానీ, చల్లడం వల్ల గాని తల్లి కర్ర ,పిల్ల కర్ర ఈనీ కంకులు వస్తున్నాయి అన్న ఫిర్యాదు మేరకు గురువారం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్యతో పాటు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కు చెందిన శాస్త్రవేత్తలు నరేష్, కిరణ్, ఆదర్శ్ లు వరి పైరును పరిశీలించారు. అనంతరం రైతులను వివరాలు అడిగి తెలుసుకుని, వ్యవసాయ యూనివర్సిటీ సిఫారసు మేరకు ఒక బస్తా యూరియాను వేసి ,మరొక ఏడు నుండి పది రోజుల వ్యవధిలో మరొకసారి ఇంకో బస్తా యూరియా చొప్పున వేసినట్లయితే నష్టాన్ని అధిగమించే అవకాశం ఉందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బుంగరాజు ,వ్యవసాయ విస్తరణ అధికారి భవాని, రైతులు కోల ఉపేందర్, శివకృష్ణ ,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు



నడిగూడెం ,జనవరి 30, ప్రజాజ్యోతి:

నడిగూడెం మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి, నాయకులు శ్రీనివాస్, సుధీర్, వెంకట రెడ్డి, వెంకన్న, సత్యనారాయణ, లింగయ్య, మహేందర్, మౌలాన, భిక్షం, వీరబాబు, సైదులు, వీరస్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరి రూరల్ జనవరి 30 (ప్రజాజ్యోతి)



కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల ను, అమలు చేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తాజ్ పూర్ గ్రామం లో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా,ఆయన విగ్రహానికి పూల మాల వేసి అనంతరం. వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి వచ్చి దాదాపు సంవత్సరం దాటిందని ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని.అన్నారు ప్రజల వద్దకే పాలన అంటూ కల్లి బొల్లి మాటలు చెప్పి, రేవంత్ సర్కార్ కాలం ఎల్లదీస్తుందని ఘాటుగా విమర్శించారు.అలాగే రైతులకు ఇస్తానన్న రైతు భరోసా మరియు నెలకు, మహిళలకు ఆసరా పథకం క్రింద నెలకు,2500,స్కూటీ లు ఇందిరమ్మ ఇండ్లు.రేషన్ కార్డులు ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలు ఇవ్వకుండ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఇక నైనా కళ్ళు తెరిచి ప్రజలకు మంచి పరిపాలన అందించాలని సంక్షేమ పథకాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం భువనగిరి పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 420 హామీలు అమలు చేయాలని డిమాండ్

### గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి వినతిపత్రం

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం, జనవరి 30, (ప్రజాజ్యోతి) :

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను ఇచ్చి అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ నాయకుడు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. మహత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం మహత్మ గాంధీ వర్ధంతి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి నెరవేర్చడం లేదని మహాత్మా గాంధీకి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక సంవత్సరం వరకే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పారని విమర్శించారు. 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 420 రోజులైనా అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. నకిలీ గాంధీలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అనేక హామీలను ఇచ్చారని వాటిని అమలు చేయడానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని మహాత్మా గాంధీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ గడ్డ మురళీధర్ రెడ్డి, జిల్లా నాయకులు కూసుకుంట్ల సతిరెడ్డి, జక్కిడి ధన్వంత రెడ్డి, శివరాత్రి కవిత విద్యాసాగర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నల్లరాజు రమేష్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నరసింహ, మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, పాండురంగ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు లారీ బిక్షం, తెలంగాణ బిక్షం, నాయకులు జక్కిడి యాదిరెడ్డి, రాచకొండ గిరి, ఎద్ల సత్తయ్య, బాకారం వెంకటేశం, ఉప్పల వీ ఆంజనేయులు, తరుణ్ నాయక్, జక్కల వెంకటేశం, బోద పట్ల భాస్కర్ రెడ్డి, మల్లెపల్లి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహ ప్రోత్సాహక పథకానికి నిధులు మంజూరు చేయాలి : రాయిరాల సుమన్



మునగాల, జనవరి 30 (ప్రజా జ్యోతి)

గత ఐదు సంవత్సరాలనుండి కులాంతర వివాహం చేసుకున్న వారికీ ఇచ్చే ప్రోత్సాహకాలు పెండింగ్లోనే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కులాంతర వివాహాలు చేసుకున్న లబ్ధిదారులు ప్రోత్సాహకాల కోసం చూస్తున్నారు . కుటుంబాలని బంధులని ఎదిరించి వివాహాలు చేసుకున్న దంపతుల నిస్సహాయస్థితిని కొందరు దుర్మార్గులు ఆసరాగా చేసుకుని, వారి ప్రాణాలకి ముప్పు తెచ్చి లాభం పొందాలని ప్రయత్నిస్తున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి . ఇటీవల సూర్యాపేట పట్టణంలో పిల్లలమర్రి కాలువ గట్టుపై జరిగిన పరువు హత్యలాంటి సంఘటనలు అత్యంత బాధాకరం . ప్రభుత్వాలు కులాంతర వివాహ ప్రోత్సాహకాలు 3 నెలల లోపే అందిస్తే దంపతులకు, ఆ ప్రోత్సాహక నిధులు చేయూతగా ఉండి, దూర ప్రాంతాలలో సైతం వారి జీవనం సాగించటానికి ఉపయోగ పడతాయి , కానీ ప్రభుత్వాలు పేరుకే పథకాలు పెట్టి, వాటి అమలుని మాత్రం గాలికి వదిలేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగానే కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రాణహాని కలుగుతుంది . కావున తక్షణమే కఠినమైన చట్టాలను ఏర్పాటు చేసి పరువు హత్యలను ఆపాలి, ప్రభుత్వాలు కులాలని నిర్మూలించే పథకాలని గాలికి వదిలేసి, కులాలను ప్రోత్సహించే పథకాలకు నిధులు కేటాయిస్తున్నారు, తక్షణమే కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలి, ప్రస్తుతం ఇస్తున్న కులాంతర వివాహల ప్రోత్సాహకాన్ని 10 లక్షలకి పెంచి, కులాంతర వివాహం చేసుకున్న అన్ని వర్గాల వారికీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టాలి డిమాండ్ చేస్తున్నాను. కార్యక్రమం లో నెమ్మది రామారావు గారు , అంగోతు పవన్ గారు పాల్గొన్నారు .

## బాపూజీ చూపిన సత్యాగ్రహం స్ఫూర్తిదాయకం

### – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



మిర్యాలగూడ, జనవరి 30,( ప్రజాజ్యోతి ):

శాంతి అహింసా మార్గంలో స్వతంత్ర ఉద్యమం నడిపిన మహాత్మా గాంధీ ఆలోచన విధానం స్ఫూర్తిదాయకమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బాపూజీ వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమానికి నాయకత్వం వహించిన మహనీయుడు బాపూజీ అన్నారు. అహింసా పోరాటం ద్వారా స్వాతంత్రం సాధించడంలో ఆయన ఆలోచన విధానం ప్రపంచ ప్రజలు స్ఫూర్తిదాయకంగా తీసుకున్నారని అందుకే బాపూజీ జన్మదినమైన అక్టోబర్ రెండును ప్రపంచ అంతర్జాతీయ అహింస దినోత్సవం గా జరుపుకుంటారని అన్నారు. గాంధీజీ జీవిత విధానం పనితీరు విలువలు భావితరాలకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## 420 అబద్ధాలు 420 గ్యారెంటీలు.ప్రజాపాలనకు 420రోజులు

### బిఆర్ఎస్ గ్రామశాఖఆధ్వర్యంలో మహాత్మాగాంధీవిగ్రహానికివినతిపత్రం.



నడిగూడెం, జనవరి 30, ప్రజా జ్యోతి:

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య ఆదేశానుసారం, బిఆర్ఎస్ పార్టీ నడిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి రోజున మండల కేంద్రంలో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తి చేసుకుంటుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను మోసం చేస్తూనే ఉన్నాడు అన్నారు.ఆరు గ్యారెంటీల కార్డుకు ఇచ్చిన 420 హామీలను పాతరేసిండు అన్నారు. అధికారంలోకి వచ్చి 420 రోజులు అవుతున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఇకనైనా ఈ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని రైతులను ప్రజలకు మహిళలకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు దున్న సుధాకర్, నూనె నాగన్న, పార్టీ సీనియర్ నాయకులు. బొల్లం శ్రీనివాస్, వందనపు మోహన్ రావు, గజ్జి అప్పారావు, మోరిశెట్టి రమణ, పల్లపు చిన్నులు,దున్న రవి, ఉద్యమ నాయకులు దున్నప్రవీణ్ నాయకులు. ఎస్ కే జలీల్ బుడే సాహెబ్, గౌస్, మండల యూత్ నాయకులు మేకల వీరబాబు, కన్నెబోయిన మురళీకృష్ణ,.బొల్లం లైన్స్, వీరస్వామి. పార్టీ నాయకులు శ్రీరాముల సైదులు, గుంజ వీరబాబు,బడేటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

## మృతుడు మల్లయ్య కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**ఆత్మకూర్ ఎం జనవరి 30(ప్రజా జ్యోతి )**

ఆత్మకూరు పట్టణ కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొంగరి మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మరియు తాజా మాజీ ఎంపీటీసీ యాస కవితా ఇంద్రా రెడ్డి మృతుని పార్థీవ దేహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం మృతుని కుటుంబ ఆర్ధిక పరిస్థితి తెలుసుకొని కొప్పుల హరిదీప్ రెడ్డి కె.హెచ్.ఆర్ ఫౌండేషన్ సహకారంతో 5000 రూ.ల నగదు సహకారం అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలోమజ్జిగ రాంబాబు గర్దసు లింగయ్య నాతి స్వామి,ఎలిమినేటి తిర్మల్ రెడ్డి మల్గా బీరయ్య బూడిద వెంకన్న అబ్బాసాయిలు గట్టు శంకర్ కోరే శ్రీను ఎలిమినేటి వెంకటేశ్వర్లు మజ్జిగ నరేష్,యాస మహేందర్ మల్గ క్రాంతి ఎండి హైమద్ పంజాల రాజు గడ్డం సతీష్ ఎలిమినేటి మత్స్యగిరి నాతి వినయ్ యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు అభినందనలు తెలిపిన భూసాని మల్లారెడ్డి

### కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం



**కోదాడ టౌన్, జనవరి 30 ( ప్రజా జ్యోతి ):**

కోదాడ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూసాని మల్లారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ లకు శాలువా పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో మొదటినుంచి కష్టపడి పని చేసిన వారికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు తగిన గుర్తింపు ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**హుజూర్ నగర్ జనవరి 30 (ప్రజా జ్యోతి )**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే బుద్ధిని గాంధీజీ ప్రసాదించాలని మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడి అన్నారు.గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం సైదిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెడుతూ కాలయాపన చేయకుండా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ నబీ మాజీ సర్పంచులు గుజ్జుల సుజాత అంజిరెడ్డి షేక్ అలీ కీత జయమ్మ ధనమూర్తి గల్లా సైదులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కాసర్ల నాగేశ్వరరావు మేడి రాము లక్ష్మణ్ దావీద్ సుందర్ సత్యనారాయణ ఇస్మాయిల్ గుంజ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

### విశ్రాంత ఉద్యోగుల సమూహిక జన్మదిన వేడుకలు

### పెన్షనర్స్ భవన్ లో ఘనంగా సామూహిక జన్మదిన వేడుకలు

### రాష్ట్రంలోనే ఆదర్శంగా కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం

### రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ. సీతారామయ్య





**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జనవరి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. పెన్షనర్లు తప్పనిసరిగా కార్యాలయంలో జరిగే వేడుకలకు హాజరు కావాలన్నారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అమృత రెడ్డి, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, ,పొట్ల జగన్మోహన్ రావు,భ్రమరాంబ,శోభ, గడ్డం. నరసయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

### మహాత్మా గాంధీ ఆశయాలను సాధిద్దాం

### టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



**కోదాడ టౌన్, జనవరి 30 ( ప్రజా జ్యోతి ):**

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను సాధిద్దామని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్ లో ఉన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర కీలకమన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని అన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరివరకు నడిచారని అన్నారు. నేటి యువత వారి ని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, సుందరి వెంకటేశ్వర్లు, డేగ శ్రీధర్, షమ్మీ,బాగ్దాద్, భాజాన్, ధావల్, గుండె పంగు రమేష్,ముస్తఫా, బాబా, సైదిబాబు, రహీం, ఖాజా గౌడ్, గంధం పాండు, శోభన్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా ప్రమోషన్ పొందిన సైదయ్యకు ఘన సన్మానం

### పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుంది



**కోదాడ టౌన్, జనవరి 30 (ప్రజా జ్యోతి ):**

పదోన్నతితో బాధ్యత మరింత పెరుగుతుందని పలువురు కోదాడ మిత్రమండలి సభ్యులు తెలిపారు. గురువారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో మిత్రమండలి సభ్యులు ముత్తినేని సైదయ్య ఇటీవల ఏఎస్ఐ నుంచి ఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా కోదాడ మిత్రమండలి సభ్యులంతా కలిసి వారి దంపతులకు శాలువా, పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో ముత్తినేని సైదయ్య నిబద్ధత, అంకితభావంతో పని చేశారని వారి సేవలను కొనియాడారు. పదోన్నతి లభించడం విధి నిర్వహణలో బాధ్యతను మరింత పెంచుతుందని భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని ఇటువంటి పదోన్నతులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి అధ్యక్షులు మేకల వెంకట్రావు, ఎస్ ఆర్ కే మూర్తి, ముత్తవరపు పాండురంగారావు, పైడిమర్రి సత్తిబాబు, పట్టాభి రెడ్డి, పోటు రంగారావు, యలమందల నరసయ్య, నాగేశ్వరరావు, పాశం నాగిరెడ్డి, కరుణాకర్, శ్రీనివాసరావు, సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలు 420 రోజులైనా అమలు చేయలేని వైనం

### –కాంగ్రెస్ మోసపూరిత హామీలపై గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు



**మునగాల జనవరి 30,(ప్రజా జ్యోతి );**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈనెల 30 నాటికి 420 రోజులైన సందర్భంగా ప్రజలకిచ్చిన 420 ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉడుం కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ పాల్గొని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తోగరు రమేష్ మాట్లాడుతూ...ఇచ్చిన హామీలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉరితాళ్లుగా మారుతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మునగాల తాడువాయి సహకార సంఘ సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, తోగరు సీతారాములు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి శ్రీనివాసరావు, ఇంద్రకరణ్ రెడ్డి, ఎల్ పి రామయ్య, ఎలక వెంకట్ రెడ్డి మరియు ఇతర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

# పెండింగ్ భూములకు మోక్షం.... డిజిటలైజేషన్ కు సిద్ధం...!

### పైలెట్ ప్రాజెక్టుగా ఐలాపురం, ఉట్లపల్లి గ్రామాలు ఎంపిక

### – తహసిల్దార్ హరిబాబు

**మిర్యాలగూడ, జనవరి 30,( ప్రజాజ్యోతి ):**

వివిధ కారణాలతో ధరణిలో ఆన్ లైన్ కాకుండా పెండింగ్ లో ఉన్న భూములకు ఎట్టకేలకు మోక్షం లభించింది. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో మిర్యాలగూడ మండలంలో పైలట్ ప్రాజెక్టుగా ఐలాపురం, ఉట్లపల్లి గ్రామాలను ఎంపిక చేసినట్లు మిర్యాలగూడ తహసిల్దార్ కే. హరిబాబు గురువారం తెలిపారు. ఈ మేరకు ఆయా గ్రామాలలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలోని డిజిటలైజ్ కానీ భూములు సుమారు 2,875 ఎకరాలు ఉన్నాయన్నారు. సాదా బైనమాలు, కుటుంబంలో సమన్వయం లేక వివిధ కారణాలతో భూములు బదిలీ కాకపోవటం తదితర సమస్యలున్న భూములను పార్ట్ బీలో చేర్చారని, ఇప్పటికీ అవి డిజిటలైజేషన్ కాకుండా పెండింగ్ లోనే ఉన్నాయని కొత్త ప్రభుత్వం భూమాత లో పెండింగ్ భూములను పరిష్కరించాలంటూ ఆదేశించడంతో ఆన్ లైన్ నమోదు మొదలుపెట్టామని అన్నారు. ఐలాపురం గ్రామపంచాయతీ పరిధిలో 78, ఉట్లపల్లి పంచాయతీ పరిధిలో 68 పెండింగ్ కేసులు ఉన్నాయని ఆయా గ్రామాలలో రైతులను సమన్వయపరిచి సమస్యలను పరిష్కరించి భూములను డిజిటల్ చేస్తామని అన్నారు. ఆ రెండు గ్రామాలు పూర్తికాగానే మిగిలిన గ్రామాల్లో కూడా పెండింగ్ భూములను పరిష్కరించి నిబంధనల మేరకు డిజిటలైజేషన్ ప్రక్రియ మొదలు పెడతామని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐబి సత్యనారాయణ ఉన్నారు.







## ఉత్తమ అధికారులకు సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సన్మానం



**దామరచర్ల, జనవరి 30,( ప్రజా జ్యోతి ):**

సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం రోజు ఉత్తమ అవార్డు పొందిన అధికారులు మండలతహసీల్దార్ జవహార్ లాల్ నాయక్ , మండల వైద్యాధికారి డాక్టర్ ఆడావత్ నాగేశ్వరావు లను గురువారం సన్మానించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ వృత్తిపరంగా వారు చేసినటువంటి శ్రమను, పనితనాన్ని గుర్తించి అవార్డు రావడం గిరిజన జాతికి గర్వకారణమన్నారు. వృత్తిపరంగానే కాకుండా జాతిని జాగృత పరిచి గిరిజన జాతి అభివృద్ధిలో భాగుపంచుకోవాలన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు తోటి మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ మోహన్ నాయక్,సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు వీరా నాయక్, సచిన్ నాయక్, బాబు నాయక్, ప్రసాద్ నాయక్,అమృనాయక్, మున్నా నాయక్, మహిళా నాయకురాలు శారదా, మంగతా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 17న వాడపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద బహిరంగ వేలం పాటలు



**దామరచర్ల, జనవరి 30,( ప్రజా జ్యోతి ):**

మండలంలోని ప్రసిద్ధ సంగమ క్షేత్రమైన వాడపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద పలురకాల అమ్మకాల కోసం ఫిబ్రవరి 17న బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారిణి బి. జ్యోతి, చైర్మన్ పొదిల శ్రీనివాస్ లు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయం వద్ద కొబ్బరికాయలు అమ్ముకునేందుకు, లడ్డు పులిహోర ప్రసాదాలు విక్రయం చేసేందుకు, పార్కింగ్ రుసుము వసూలు చేసేందుకు హక్కు దక్కించుకునేందుకు వేలం పాటలు నిర్వహించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 20, 2025 నుండి ఫిబ్రవరి 19, 2026 వరకు సంవత్సరం కాలపరిమితితో ఈ హక్కులు ఉంటాయన్నారు. ఆసక్తి కలవారు పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట ధర్మకర్తల మండలి సభ్యులు దేవళ్ళ నాగయ్య, బాణావత్ అరుణ, అలుగుల దుర్గారావు, చిట్టిపోలు వెంకట నరసయ్య, కాతోజు శ్రీధర్, మాగంటి గురుమూర్తి తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ఆశయంతో చదవాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**యాదాద్రి భువనగిరి, జనవరి 30 (ప్రజా జ్యోతి)**

యాదగిరిగుట్ట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.సమయపాలన పాటించాలన్నారు. పాఠశాలలో ఉన్న మౌళిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలను, వంట చేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి. విద్యార్థులను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఉత్తమ ఫలితాలు వచ్చేలా సాధన చేయించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలన్నారు. కిచెన్ షెడ్ లేకపోవడంతో, ఏఈ కి ఫోన్ చేసి కిచెన్ షెడ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు షీభా, జ్యోతి శంకరయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నాటి అమరుల త్యాగాలే నేటి స్వతంత్ర ఫలాలు

### మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు.



**మునగాల జనవరి 30 (ప్రజా జ్యోతి ):–**

మునగాల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు అమరవీరుల దినోత్సవం లో పాల్గొని అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరులను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా అహింసా మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



**భువనగిరి,జనవరి 30 (ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను,అమలు చేయాలనీ భువనగిరి బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ శాఖ,ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా,ఆయన విగ్రహానికి పూల మాల వేసి అనంతరం. వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ ఎనబోయిన,ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి వచ్చి దాదాపు సంవత్సరం దాటిందని ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని.అన్నారు ప్రజల వద్దకే పాలన అంటూ కల్లిబొల్లి మాటలు చెప్తూ, రేవంత్ సర్కార్ కాలం ఎల్లదీస్తుందని ఘాటుగా విమర్శించారు.అలాగే రైతులకు ఇస్తానన్న రైతు భరోసా మరియు నెలకు, మహిళలకు ఆసరా పథకం క్రింద నెలకు,2500,స్కూటి లు ఇందిరమ్మ ఇండ్లు.రేషన్ కార్డులు ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలు ఇవ్వకుండ కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇకనైనా కళ్ళు తెరిచి ప్రజలకు మంచి పరిపాలన అందించాలని సంక్షేమ పథకాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం భువనగిరి పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.